


# వెలుగు

మా బడికి పండుగ సెలవులిచ్చారు. ఆ రోజునే బస్సులో మా ఊరు బయలుదేరేను.

ఇలు చేరుసరికి చెల్లాయి పద్మ, నేను రావటం చూచి "అమ్మా!-అన్నయ్య వస్తున్నాడే" అని కేకలు వేస్తూ నా దగ్గరకు పరుగెత్తుకు వచ్చింది. నా చేతిలోవున్న సంచీ ఆమె కందించి చిరునవ్వుతో గుమ్మం ఎక్కేను.

అమ్మ లోపలినుండి వస్తూ, చెంబుతో నీళ్లు తెచ్చి అందించి "ఏరా నాయనా! అలా చిక్కిపోయావే?—పెంట్లో తులా సాగా వుందా?" అని అందరి తల్లుల మాదిరిగా ఆప్యాయంగా అడిగింది.

బాగున్నానని తలవూపేను. ఆమె నన్ను తదేకంగా చూస్తూ క్షణంలో కళ్ళలోకి నీళ్లు తెచ్చుకొని, చీరకొంగుతో తుడుచుకుంది. నాకీ సంఘటన క్రొత్తకాదు. ఊరు వస్తున్నప్పుడల్లా ఆమె అలాగే దుఃఖిస్తుంది. నా కాళ్లు చేతులు కడుక్కోవడం అయిన తరువాత అంతా లోపలకు వెళ్ళేం. అమ్మ వసుండే వంటింట్లోకివెళ్లింది. పద్మ ఇంతట్లో ఎక్కడికి పోయిందో తెలియదు. బహుశా నేను తెచ్చిన మిఠాయి పని పడుతూ వుంటుంది.

కొంతసేపు విశ్రాంతి తీసుకోవాలని దగ్గరలో వేసివున్న నులకమంచంమీద నడుం వాల్చేను. ఒక ఈగ 'గీయ్...'మంటూ రొద చేస్తూవుంటే 'ఎక్కడా?' అని నాలుగు గోడలూ పరికించి చూస్తూవున్నాను. గదికి ఒక మూల రెండు గోడలమధ్య ఒక సాలెపట్టు (గూడు) వుంది. అందులో ఒక ఈగ చిక్కుకొని గొడవచేస్తూ వుంది. ఆహారం పడిందని అలని సాలెపురుగు ఈగను సమీపించి దాన్ని తన విషపు దారముతో బంధిస్తూంది. నేను వెంటనే లేచి సాలెగూడును చెదరగొట్టేను. సాలెపురుగు పారిపోయింది. ఈగ ఎగిరిపోయింది. నేను మంచంమీద వాలిపోయేను.

నేనిప్పుడు చేసిన పని 'మంచిదా? కాదా?' అని చర్చించుకోసాగేను. ఒక ప్రాణి ఆపదలో వున్నప్పుడు రక్షించడం ధర్మం. అలాంటప్పుడు మరొక ప్రాణి బ్రతకడానికి కావలసిన ఆహారం చెడగొట్టటం పాపం కాదా? నా చిన్నబుర్రకు ఈ పెద్ద సమస్య ఎటూ తేలలేదు.

టి. దుర్గాసింగ్

ఇంతట్లో "భోజనానికి లేవరా! మీ నాన్న సాయంత్రం వరకూ రారు" అంది మా అమ్మవచ్చి.

నేను వంటింట్లోకి వచ్చి పీటమీద కూర్చున్నాను. పద్మ ఎక్కడనుండి వచ్చిందో, పరుగునవచ్చి నన్ను ఆనుకుంటూ కూర్చొని "నాకూ వడ్డించవే అమ్మా! అన్నయ్యా, నేనూ తింటాం," అంది ముద్దుగా.

అమ్మ వడ్డించింది విస్తట్లో. నేనూ, చెల్లాయి ఆరగించడానికి ఉపక్రమించేం.

"అన్నయ్యా! మరేం, లక్ష్మివాళ్ళ నాన్నకూ, మనకూ మాటలు లేవు. తెలిసిందా? వాళ్ళెవరూ మనయింటికి రావటం లేదు. మనం పోవడం లేదు," అంది వున్నట్లుండి.

'ఏమి జరిగింది' అన్నట్లుగా అమ్మవైపు చూచేను. అమ్మ జరిగినదంతా చెప్పింది.

లక్ష్మితండ్రి శంకరయ్యకూ, మా నాన్నకూ పొలాలు వైశాల్యం విషయంలో తగాదాలు వచ్చేయట, మా నాన్న కంగులో న్యాయం జరగలేదట. ఊళ్లోని కొంతమంది పెద్ద మనుష్యులు, చివరకు కరణంగారు కూడ శంకరయ్య పక్షమేనట. అందుకే నాన్న వాళ్ళ మీద మండిపడుతున్నారట. ఇది అమ్మ చెప్పిన మాటల్లోని సారాంశం.

అంతావింటూ అన్నం సహించక అక్కడ నుండి లేచి వెళ్ళిపోయేను. అమ్మ ఏమీ అనలేదు. చూస్తూ వూరుకుంది. ఆమెకు నా మనస్తత్వం బాగా తెలుసు.

మళ్ళావచ్చి మంచంమీద నడుంవాల్చేను. అమ్మ చెప్పినదంతా తలచుకుంటూ, ఎటూ పాలుపోక దొర్లుతున్నాను. బయటకు పోవడానికి మనస్కరించలేదు. చూస్తూ వుండగానే సాయంత్రమయింది. అలాగే రాత్రి అయింది. నాన్న యింకా రాలేదు. చెల్లాయి నేనూ భోంచేశాం. లాంతరు ముందు కూర్చొని ఆ రోజు దినపత్రిక చూస్తూ వున్నాను.

"ఏరా! ఎప్పుడు రావడం? చదువుకుంటున్నావా? చదువుకో" అంటు ఆగకుండానే నాన్న లోపలకు వెళ్లిపోయేను. ఆయనను మాపాలేరు బాలయ్య మరిఇద్దరు ఎవరో లావుగా, బలంగా వున్నవారు అనుసరించేరు. పత్రిక చేతిలోనే వుంది, మనస్సుమట్టుకు అక్కడలేదు.

గోడమీదబల్లి లాంతరు వెలుతురుకు చేరి,

# ★ వెలుగు ★

ఆనందంతో విహరిస్తున్న ఉసుళ్ళను, రెక్కల పురుగుల్ని పట్టుకొని భక్షిస్తూవుంది. లేచి బల్లిని బెదిరించేను. అది మాయమయింది లాంతర్ని కోపంతో ఆర్పేసేను దినిమూలంగా నేకదా. పురుగులు ఇక్కడ చేరడం, బల్లి వాటిని తినడం జరిగిందని.

అలా లాంతరు ఆర్పేసి నిద్రపోదామని చివరి గదిలోకి వెళ్ళేను. గది తలుపులు వేసివున్నాయ్. లోపలనుండి మెల్లగా మాటలు వినబడ్తూ వుంటే. ఏమిటో అని చెవిగోడకు నిక్కించి వింటున్నాను.

అది నాన్నగొంతుక "అదేం కుదరదు. వందరూపాయలు ఇప్పుడు ఇస్తాను. ఆపని జాగ్రత్తగా జరిపేరంటే మరో వంద. ఏమంటావ్ రంగడూ"

"చిత్తం బాబుగారూ"

"జాగ్రత్తగా జరగాలిసుమా! మరో కంటికి కనిపించకుండా..."

"చూస్తారుగా మాతడాకో ఎల్లుండి తెల్లారి కల్లా శంకరయ్య బూడిద మిగులుతుంది," అన్నాడు ఒకతను. "వాళ్ళ కుటుంబాన్ని మానుతో సహా కాల్చేస్తాం" అన్నాడు మరొకడు.

నన్ను భయం ఆవరించింది. కాళ్లు వణికేయి. నాన్నను యీ మహానీచకృత్యాన్నుండి వారించాలనుకున్నాను. కాని యిది సమయం కాదని వూరుకున్నా. అక్కడ మరి నిలబడం బాగుండదని మరోగదికి పోయి నిద్రపోవడానికి ప్రయత్నించేను. చాలసేపటికి నిద్రవచ్చింది. ఆ నిద్రలో ఒక చిన్న కల.

ఒక చక్కటికోలను. ఆకోలనులో రకరకాలైన కలువ పువ్వులున్నాయ్. నీళ్ళలో రంగురంగుల చేపలెన్నో ఎగిరెగిరి లోపలికి పోతూ ఎంతో హాయిగా ఆడుకుంటున్నాయి. వాటికేం తెలుసు, ఒడ్డున తమకోరకు కొంగ కాచుకు వుందని.

కొలను ఒడ్డున ఒక కొంగ నిలబడివుంది. అది చూడ్డానికి తెల్లగా అందంగా వుంది. అది చేపలను తినాలని వాళ్ల రాకకోరకు వేచివుంది. దానికేం తెలుసు, తనకోరకు పిట్టలు వేటగాడు చెట్టువెనక వేచివున్నాడని.

అక్కడకు దగ్గర్లోనే పిట్టలవేటగాడొకడు పొంచివున్నాడు,

చెల్లాయి నన్ను వచ్చి లేపడంతో కల అంతటితో ఆగిపోయింది 'ఈకల అర్థమేమిటికి!

"తెల్లారిపోయిందిలే, నాన్న అప్పుడే బయటకు వెళ్లిపోయేడు కూడాను," అంది పద్మ.

లేచి కాలకృత్యాలు తీర్చుకొని, కాగితంలో ముఖ్యమైన కొన్ని విషయాలు వ్రాసి, సరాసరి శంకరయ్యగారింటికి తెగించిబయలుదేరేను.

బయట అరుగుమీద శంకరయ్య, ఆ వూళ్ళో పెద్దమనుష్యులుగా చెలామణి అవుతున్న వెంకట్రావు, కన్నయ్య కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. మరి యిద్దరు పాలేర్లు నిలబడివున్నారు.

నేను రావడం చూచి "ఓహో! రామంగాడి కొడుకు వస్తున్నాడు. తమతో పోట్లాడానికేమో!" అన్నాడు వెంకట్రావ్ వెటకారంగా. అందరూ నవ్వేరు.

"ఏడిసేరు మూగవెధవ! ఆడేం చేస్తాడు," అన్నాడు కన్నయ్య. నేను వాళ్ల దగ్గరగా పోయి శంకరయ్యకు నమస్కరించి, వ్రాసి తెచ్చిన కాగితాన్ని అందించేను. ఆయన గర్వంగా మీసాలు తిప్పుతూ. మరోక చేతో కాగితాన్ని అందుకొన్నాడు.

అందులో నేను ఇలా వ్రాశాను.

'శంకరయ్య మామగారికి నమస్కరించి చెప్పేదున్నది: మీరు ఎంతో సిరిసంపదా కలవారు, గౌరవనీయులు, కీర్తిపరులు, ఊళ్ళో పెద్దమనిషిగా వర్తించబడేనవారు. అన్నింటికంటే మిన్నగా విద్యావంతులు. మీతో పోల్చుకుంటే మానాన్న ఎందులోనూ సరితూగరు.

నిజంగా విద్యావిహీనుడు మానాన్న. అహంకారం తప్ప ఆలోచనాశక్తిలేదు. పగతో ఎటువంటిపాపకృత్యాన్నైనా చేయడానికి వెనుకాడరు.

మరి మీరు విద్యావంతులు. విజ్ఞానవంతులు ఏదిన్యాయం! ఏది ధర్మం? అన్న పదాలకు అర్థం తెలిసినవారు. పెద్దలు మీరు, పిన్నవాడిని నేను. నేను మీకు హితవులు చెప్పదగిన వాడినికాను. కాకపోయినా నేను మీకు ఒక మనవి చేస్తున్నాను.

ఈ రోజు రాత్రి మీ కుటుంబాన్నంతా నాశనం చేయడానికి సిద్ధమయ్యేరు నాన్న. మీరు రక్షించుకోండి నాన్నను మాకు దక్కించండి. రెండు కుటుంబాలు కలసి ఎప్పటివలె సుఖంగా వుండేటట్లు చేయండి. సాటివారికి ఆదర్శప్రాయులుకండి. ఇదే నా ప్రార్థన.

శంకరయ్యగారు కాగితం పూర్తిగా చదివి నట్లుంది. ఆయన కళ్ళు చెమ్మగిలేయి. చేతులు వణుకుతున్నాయి. నేను ఎందుకున్నానుంచి దని ఆయన చేతిలోవున్న కాగితాన్ని లాక్కొని ముక్కముక్కలుగా చించివేసేను.


ఆయన నావైపు ఆశ్చర్యంగా చూచి అంతటిలో ఎంతో ఆనందంతో లేచివచ్చి నన్ను కౌగలించుకొని "నివు సామాన్యుడివి కావురా! దేవాంతకుడివి! నాకు వెలుగు చూపెట్టేవ్" అని కళ్ళు తుడుచుకొని "రా, లోపలికి పోదాం. కాఫీ త్రాగి వెడుదువు కాని" అంటూ నా భుజంమీద చేయివేసి లోనికి తీసుకుపోయేడు.

నాకు అమితమైన ఆనందం కలిగింది, ఇంత త్వరగా శంకరయ్య ఇలా మారిపోతాడని తలచకపోవడమే అందుకు కారణం.

పెద్దమనుష్యులు తెల్లబోయేరు, సమస్య తేలిగ్గా తేలిపోయినందుకు.

* * *

సెలవులన్నీ యిట్టే అయిపోయేయి. నేను మా 'మూగ—చెవిటి' బడికి ఆ రోజున ఆనందంతో బయలుదేరేను. బస్సుదగ్గర మా నాన్న, చెల్లాయి పద్మ, మేనమామ శంకరయ్య, అత్త వీడ్కోలిచ్చారు. ★



"కాఫీకి తెలుగు చెబితేనే మా అమ్మాయి విస్తా!"

ఈ. ఎలిరాజ్, నాగార్జునసాగర్,